## బీసీ కమిషనర్ చైర్మన్ జి నిరంజన్ కి వినతి పత్రం ఇచ్చిన కూకట్పల్లి జనసేన నాయకులు :ప్రేమ కుమార్



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, జూన్ 13
ఈరోజు ఖైరతాబాద్ లొ గల బిసి కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్ ని కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ జాబితా నుండి తొలగించిన 26 కులాల వారిని తిరిగి బీసీ జాబితాలో చేర్చవలసిందిగా బీసీ కమిషనర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా కోరుకుంటూ
కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ 14.08.2014 %+ూమీ అశీ% : 3 ద్వారా గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 26 కులాలను బీసీ జాబితాలో నుండి తొలగించడం జరిగినది. ఈ 26 కులాల వారు ఆర్థికంగా వెనుకబడినవారు , విరిలో ఆటో రిక్షా కార్మికులుగ ,హమాలిలుగ, నిర్మాణ రంగ కార్మికులుగ,వీధి వ్యాపారులుగ వివిధ వృత్తులతో జీవనం సాగిస్తున్నారని , బీసీ జాబితా నుండి తొలగించడం వల్ల వీరికి ఆర్థిక ఉపాధి, ఉద్యోగాలు ,పిల్లలకు విద్యా అవకాశాలు కోల్పోయి గత 11వ సంవత్సరాలుగా వీరికి అన్యాయం జరిగిందని , ప్రస్తుతం 26 కులాలు వారు నిస్సహాయులై దయనీయ స్థితిలో ఉన్నారని , కావున వీరిని తిరిగి బిసి కులాల జాబితాలో చేర్చవలసిందిగా , బీసీ కమిషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు తొలగించిన 26 కులాలకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ తరఫున కోరుచున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, %చీ%.నాగేంద్ర, కలిగినీడి ప్రసాద్, అడబాల షణ్ముఖ ,పోలిబోయిన శ్రీనివాస్ ,మాధవ్ పులగం సుబ్బు ,పుష్పలత ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వేలిముద్రలు వేసి ధ్రువీకరించుకుంటేనే రైతులకు అన్నదాత సుఖీభవ సొమ్ము

**సత్యవేడు మండల వ్యవసాయ అధికారి మురళి**



ఐ ఎన్ బి టైమ్స్ సత్యవేడు ప్రతినిధి. జూన్ 13:
రైతులు సంబంధిత సచివాలయ వ్యవసాయ అసిస్టెంట్లు వద్ద వేలిముద్రలు వేసి ధ్రువీకరించుకుంటేనే అన్నదాత సుఖీభవ సొమ్మును ప్రభుత్వం జమ చేస్తుందని తిరుపతి జిల్లా సత్యవేడు మండల వ్యవసాయ అధికారి మురళి చెప్పారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలోని 26 రెవెన్యూ గ్రామాలకు సంబంధించి అర్హులైన రైతులు 3485 మంది ఉన్నట్టు పేర్కొన్నారు.అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ పథకం కింద ఒక్కో కుటుంబానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏడాదికి 20 వేల రూపాయలను జమ చేస్తుందన్నారు. ఇందులో అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 14 వేల రూపాయలు,కేంద్ర ప్రభుత్వం 6000 రూపాయలు రైతుల ఖాతాలోకి జమ చేస్తుందన్నారు. అందువల్ల రైతులు వారి వారి పరిధిలోని సచివాలయాలకు వెళ్లి వ్యవసాయ అసిస్టెంట్లను కలిసి వేలి ముద్రలను వేయాలన్నారు. వేలిముద్రలు వేసి ధ్రువీకరించకపోతే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా సొమ్ము రైతుల ఖాతాలోకి జమ కాదన్నారు. రైతులందరూ వేలిముద్ర వేసి దృవీకరించుకోవడానికి ఈనెల 20 తేదీ తుది గడువు అన్నారు.కాగా మదనంబెడు, దాసుకుప్పం, ఆంబాకం, సిరణంబుదురు సచివాలయాలకు సచివాలయాలకు సంబంధించిన రైతులు వ్యవసాయ అసిస్టెంట్ మురళి(8106712565),సత్యవేడు,విఆర్ కండ్రిగ,కాలమనాయుడుపేట సచివాలయానికి సంబంధించి వ్యవసాయ అసిస్టెంట్ స్వర్ణ (9000729502) కన్నవరం,పివిపురం,ఇరుగుళం, రాజగోపాలపురం,పెద్దఈటిపాకం సచివాలయ పరిధిలోని రైతులు వ్యవసాయ అసిస్టెంట్ మదన్మోహన్(9963324487)మొబైల్ నెంబర్లను సంప్రదించి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చు అని అన్నారు.

## జేఎన్టీయూహెచ్ యూసీఈఎస్టిఎచ్‌లో IEEE PES స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్ ప్రారంభం

ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, జూన్ 13:జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ (%జీచీఖ=%) యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ హైదరాబాద్ (%ఖజజుూ=%) యొక్క ఎలక్ట్రికల్ %డ% ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం మరియు %×జుజుజు% స్టూడెంట్ బ్రాంచ్ సంయుక్తంగా %×జుజుజు ౧ాశీషవతీ డ జుఅవతీస్త్రవ ౧ాశీఎఅవ్ఎ (౧ాజుూ%) స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్ (%ాదీజ28061ూ%)ను ఈరోజు ఉదయం 11:00 గంటలకు విభాగంలోని సెమినార్ హాల్లో ఘనంగా ప్రారంభించారు.కార్యక్రమం ఆతిథ్య బృందం స్వాగతం, దీపప్రజ్వలనతో ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జేఎన్టీయూహెచ్ గౌరవ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థి శాఖలు పరిశోధన, నాయకత్వం మరియు నూతన ఆవిష్కరణల అభివృద్ధికి మౌలిక తూనికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా సుస్థిర విద్యుత్ శక్తి రంగంలో విద్యార్థుల పాత్రను ఆయన హైలైట్ చేశారు. కొత్తగా ఏర్పడిన %౧ాజుూ% చాప్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. %×జుజుజు ౧ాజుూ% రీజియన్-10 కార్యదర్శి డా. వీ.ఎస్.కే. మూర్తి బాలిజేపల్లి , %×జుజుజు% యొక్క గ్లోబల్ లక్ష్యాల గురించి వివరించారు. అంతర్జాతీయ సాంకేతిక వేదికల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని ఉత్సాహపరిచారు. %×జుజుజు ౧ాజుూ% హైదరాబాద్ సెక్షన్ ఛైర్ డా. జి. శివ కుమార్ , విద్యార్థులలో పరిశ్రమ మరియు అకడమిక్ రంగాల మధ్య అనుసంధానాన్ని సాధించడంలో ఇటువంటి శాఖల ప్రాధాన్యతను వివరించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డా. జి. వెంకట నరసింహ రెడ్డి , ఈ శ్రేణి అకడమిక్ సాధన కోసం విభాగాన్ని మరియు విద్యార్థులను అభినందించారు.కార్యక్రమాన్ని విజయవంతంగా సమన్వయం చేసినవారు:డా. కె. నాగ సుజాత, ప్రొఫెసర్, %జుజుజు డ% సలహాదారు, %జీచీఖ= ×జుజుజు ౧ాజుూ జష్టుజ్‌వతీ
%డా. కె. అనితా షీల, ప్రొఫెసర్, %జుజుజు డ జీచీఖ= ాదీజ% కౌన్సిలర్
డా. కె. భాస్కర్, ప్రొఫెసర్ %డ% హెడ్, ఎలక్ట్రికల్ %డ% ఎల్టానిక్స్ ఇంజినీరింగ్ విభాగం
ఈ ప్రారంభోత్సవం విద్యుత్ మరియు శక్తి వ్యవస్థల రంగంలో ఇంటర్‌డిసిప్లినరీ సహకారం, పరిశోధన మరియు అవగాహన కార్యక్రమాలకు పునాది వేసే విధంగా నిలిచింది.
%ళ8:43 ూవీ, 6/14/2025ఠ ం91 96422 47728: ళిళి
ళ8:44 ూవీ, 6/14/2025ఠ% ం91 96422 47728: ఫ్రైడే డ్రైడే పరిశీలనకు వచ్చిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి... డాక్టర్ రవి




ఐ ఎన్ బి టైమ్స్ రాజుపాలెం మండలం ప్రతినిధి జూన్ 13
ఈ రోజు పైద నెమలిపూర్తి గ్రామంలో ప్రజలకు అవగా అవగాహన కల్పించిన పరిశీలించడానికి వచ్చిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ రవి మాట్లాడుతూ వర్షం ఎక్కువగా పడుతున్న కారణంగా నీటి నిలువలలో దోమలు పెరిగి ప్రజల్లో డెంగు .మలేరియా వ్యాధి బారిన పడే అవకాశం ఉన్నది కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.
దోమలు కొట్టకుండా దోమ తెరలు వాడుకోవాలి. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియచేసి నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు బారిన పడకుండా ఖచ్చితంగా దోమతెరలు వాడాలని, జ్వరం వస్తే... రక్త పరీక్షలు చేయించుకొని మందులు తీసుకోవాలని కోరారు.

## పేరడం ప్రాథమిక పాఠశాల స్థాయిని కుదించొద్దు

**పిల్లల తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారికి వినతి.**



ఐ ఎన్ బి టైమ్స్ సత్యవేడు జూన్ 13:
మా గ్రామంలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న ప్రాథమిక పాఠశాల స్థాయిని కుదిన్చోద్దని తిరుపతి జిల్లా సత్యవేడు మండలం పేరడం గ్రామానికి చెందిన పిల్లల తల్లిదండ్రులు పలువురు మండల విద్యాశాఖ అధికారులకు వినతి సమర్పించారు.
శుక్రవారం పంచాయతీ సర్పంచ్ కనకరాజ్ ఆధ్వర్యంలో పలువురు పిల్లల తల్లిదండ్రులు మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ 2 ఉషను కలిసి కొన్ని తరగతులను వేరే స్కూల్లో విలీనం చేయడాన్ని ప్రస్తావించారు.ఈ సందర్భంగా చెంగల్ రాయులు, వెంకటేశులు మాట్లాడుతూ మోడల్ స్కూల్లో ముసుగులో ప్రాథమిక పాఠశాల స్థాయిని తగ్గించడం సహేతు కాదన్నారు.ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలలోనే మూడు, నాలుగు, ఐదు తరగతులను మదనంబేడు పాఠశాలలో విలీనం చేస్తే పిల్లలు చదువులకు దూరం అవుతారు అన్నారు. చదువుల కోసం ప్రతిరోజు రెండు కిలోమీటర్ల దూరం పిల్లలు వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. అందులోనూ మెయిన్ రోడ్లో వెళ్లాలంటే పిల్లలకు ప్రమాదం పొంచి ఉందనుటలో సందేహం లేదన్నారు. దీనివల్ల ప్రభుత్వ బడులు భవిష్యత్తులో మూతపడే అవకాదశాలు ఉందన్నారు. పిల్లలకు ప్రాథమిక విద్యను దూరం చేస్తే అది వారికి తీవ్ర నష్టం కలిగిస్తుంది అన్నారు.గ్రామంలో ప్రాథమిక పాఠశాల స్థాయిని తగ్గిస్తే తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపే అవకాశాలు ఉందన్నారు.దీన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా ఉన్నతాధికారులు ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాథమిక పాఠశాలను యధావిధిగా కొనసాగించాలని కోరారు.ఎంఈఓ టు ఉష దీనిపై స్పందిస్తూ ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులకు తెలుపుతామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భూషణ, తిలకమ్మ, జ్యోతి, కృష్ణవేణి, నాగజ్యోతి, కన్నెమ్మ, మనీ, నాదముని తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

- **ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**
- **పిచ్చాటూరు, నాగలాపురం లలో హాస్పిటల్ భవనం ప్రారంభం**
- **అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు మౌనం పాటించి నివాళి**
- **విద్యార్థులకు దుస్తులు పాఠ్యపుస్తకాలు ఎమ్మెల్యేచే పంపిణీ**





ఐ ఎన్ బి టైమ్స్ సత్యవేడు జూన్ 13:
ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం డిఎం అండ్ హెచ్ఓ బాలకృష్ణ నాయక్ ను కోరారు. శుక్రవారం ఉదయం పిచ్చాటూరు, నాగలాపురం లలో డిఎం అండ్ హెచ్ఓ బాలకృష్ణ నాయక్ తో కలిసి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పర్యటించి నూతనంగా నిర్మించిన ప్రజా ఆరోగ్య కేంద్ర భవనాల ప్రారంభోత్సవం చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి విరివిగా నిధులు కేటాయిస్తుందని, సరిపడ వైద్యులు, సిబ్బందిని నియమించిందన్నారు.వీటిని వినియోగించి గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే బాధ్యతను వైద్యశాఖ తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం అందించినప్పుడే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందినట్లని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళిగా వైద్యాధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం రెండు నిమిషాలు మౌనం పాటించారు. తదుపరి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం దుస్తులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎం ఓ శివయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ మునిచరిత్ర, డాక్టర్ ధనుష్, ఏఎంసీ చైర్మన్ ఇలంగోవన్ రెడ్డి, ఎంపీడీఓ మహమ్మద్ రఫీ, తహసిల్దారు టీవీ సుబ్రహ్మణ్యం, ఎంఈఓ లు హేమమాలిని, యుగంధర్ రాజు, హెచ్ఎం గిరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

